క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరికలు



మహబూబాబాద్ రూరల్: సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మండలంలోని అయోధ్య గ్రామం నుంచి ప్రజలు శుక్రవారం ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు జినుక రవీందర్, కోల సత్యం, హెచ్చు కృష్ణ, వడకాల సాయిచందర్, హెచ్చు ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్



మరిపెడ: నూతనంగా మరిపెడ మున్సిపాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రామడుగు విజయానంద్ శుక్రవారం డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

కార్మిక హక్కుల రక్షణకు పోరాటాలే శరణ్యం

నెహ్రూసెంటర్: కార్మిక హక్కులు, చట్టాల రక్షణకు ఐక్య పోరాటాలే శరణ్యమని కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని భట్టు అంజయ్య భవన్‌లో కార్మిక సంఘాల సమావేశం శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా కుంట ఉపేందర్, రేషపల్లి నవీన్ శివ్వారపు శ్రీధర్, ఎస్‌కె మధార్, బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ.. జూలై 9వ తేదీన జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.

వెదజల్లే పద్ధతిలో పెట్టుబడి ఆదా

గార్ల: వరిపంటలో వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం ద్వారా ఎకరాకు రూ.10వేల వరకు రైతుకు పెట్టుబడి ఆదా అవుతుందని వ్యవసాయ అధికారి కావటి రామారావు సూచించారు. శుక్రవారం మండలంలోని దుబ్బగూడెం గ్రామంలో వెదజల్లే పద్ధతి ద్వార వరిపంట సాగు చేస్తున్న రైతు జాస్తి రాజా పొలంలో ఆయన రైతులకు అవగాహన కల్పించారు.

అభివృద్ధే లక్ష్యం

గూడూరు: జాతీయ ఎస్టీ కమిషన్ ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సమస్యల పరిష్కారమే జాటోతు హుస్సేన్‌నాయక్ లక్ష్యమని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రాంబాబునాయక్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం గిరిజన బిడ్డ జాతీయ సభ్యుడిగా ఆయన చేసిన సేవలపై రాసిన పుస్తకాలను అధికారులకు, ప్రముఖులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పడాల నాగరాజు, బత్తుల లక్ష్మణ్‌యాదవ్, కొరె అనిల్ పాల్గొన్నారు.

ఆర్థికంగా ఎదగాలి

గార్ల: విద్యా, ఉగ్యోగ రంగాల్లో మాదిగలు రాణించి సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కోళ్ల శివ మాదిగ సూచించారు. శుక్రవారం గార్లలోని అంబేడ్కర్ భవన్‌లో జరిగిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో సభలు పెట్టి, వర్గీకరణకు మద్దతు తెలిపిన అన్ని కులాల వారికి కృతజ్ఞతలు తెలిపి సత్కరించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎల్లయ్య, గిన్నారపు మురళీ, వెంకన్న, వెంకటేశ్వర్లు, రమేష్, హనుమంతరావు, గంగ, శారద, రాజమ్మ, మురళీకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

మహబూబాబాద్ అర్బన్: కాకతీయ యూనివర్సిటీ ఆరో సెమిస్టర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలో నలంద డిగ్రీ కళాశాలలో వివిధ గ్రూపుల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించిందని కళాశాల చైర్మన్ నూకల శ్రీరంగారెడ్డి, కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ, డైరెక్టర్ సాధన శుక్రవారం తెలిపారు. బీఎస్సీ గణిత కంప్యూటర్ విభాగంలో కోడి మానస 9.12, చలమల జాస్య 8.46, చెంచు ప్రవీణ్ 8.19, సాయిమాల 8.2, జ్ఞాన కావ్య 8.16, రక్షిత 8.3, బీజెడ్సీ, బీఎస్సీ గ్రూపుల విభాగాల్లో సంద్ర్శిత 8.21, శ్రీరామ్ శెట్టి ఆకాష్ 8.64, సానియా 8.26, బీకాం కంప్యూటర్ విభాగంలో సుత్వాల్ లోచన 8.10, మా రెడ్డి శ్రీకాంత్ 8.03, భూక్య సిద్దు 7.80, షేక్ సమీనా 7.64, గోపిశెట్టి గోవర్ధన్ సిద్ధూ 7.48, బీఏ విభాగంలో మహమ్మద్ సోమయ్య 7.30, దేవరశెట్టి శ్యామ్ 7.09, మోదం అంజన 6.84, భానోత్ నాగేష్ 6.74, అత్యధిక జీపీతో పాటు గ్రేడ్లు, 80 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. విద్యార్థులను అధ్యాకులు అభినందించారు.

తవ్వకాలు.. పగుళ్లు.. లీకేజీలు

- వార్డుల్లో తరచూ పగులుతున్న తాగునీటి పైపులు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో తాగునీటిని సరఫరా చేస్తున్న పైపులైన్లు తరచూ పగులుతుండడంతో తాగునీరు వృథాగా పోతోంది. ఐదు దశాబ్దాల కాలం క్రితం ఏర్పాటు చేసిన పైపులైన్ కావడం, నిత్యం రోడ్ల నిర్మాణం, నెట్‌వర్క్ పైపుల ఏర్పాటుతోపాటు ఇతర పనుల కోసం తవ్వకాలు జరుపుతుండటంతో భూమిలోని పైపులు ధ్వంసమవుతున్నాయి. దీంతో నిత్యం తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. తవ్వకాలతో రోడ్లు ధ్వంసమై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

అమృత్ పనుల్లో జాప్యం..

అమృత్ జెల్ 2.0 పథకంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో మూడు ఓవర్ హెడ్ ట్యాంకులతోపాటు వీధుల్లో పైపులైను నిర్మాణ పనులు చేపట్టారు. ట్యాంకుల నుంచి ప్రస్తుతం 15వార్డుల పరిధిలో ఇంటింటికి నల్లా కనెక్షన్ కోసం పైపులైను నిర్మిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వార్డులన్నింటిలో 27కిలోమీటర్ల మేర పైపులైన్ నిర్మాణం చేపట్టారు. పాత పీవీసీ పైపులైన్ పక్కనే తవ్వకాలు జరిపి హెచ్‌డీపీ పైపులను అమర్చే పనులు చేపట్టారు. పలు ప్రాంతాల్లో పీవీసీ పైపులు పగిలి నీరంతా వృథాగా పోతుండడంతో రోడ్లు బురదమయమై నడవడానికి వీలు లేకుండా, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైపుల కోసం తవ్విన గుంతలను పూడ్చకపోవడం, పగిలిన పైపుల మరమ్మతులను పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పగిలిన పైపులకు మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు.



యాదవనగర్‌లో పైపులు పగిలి వృథాగా పోతున్న నీరు



జెడ్పీ స్కూల్ సమీపంలో వృథాగా పోతున్న నీరు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



కురవి: సరస్వతీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్



మహబూబాబాద్ అర్బన్: బద్రినారాయణను సన్మానిస్తున్న డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్ ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీలు

- డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్

కురవి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది, దాతలు ముందుకు వచ్చి పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం సీరోలు మండలం కొత్తూరు(సీ) జెడ్పీ హైస్కూల్‌లో అదే గ్రామానికి చెందిన దాత దయ్యాల నాగేశ్వర్‌రావు స్నేహితుడి జ్ఞాపకార్థం, సభావేదిక, తన సోదరి సరస్వతీ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సరస్వతీ విగ్రహాన్ని డిప్యూటీ స్పీకర్ ప్రారంభించారు. చిన్ననాటి స్నేహితుడు, సోదరిని గుర్తించుకుని రూ.2.30లక్షలతో సభావేదిక, సరస్వతీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దాత నాగేశ్వర్ గౌడ్‌ను సత్కరించి, అభినందించారు. అనంతరం స్కూల్ ఆవరణలో మొక్క నాటారు. కార్యక్రమంలో డీఈఓ రవీందర్‌రెడ్డి, హెచ్‌ఎం ఇస్లావత్ లచ్చిరాం నాయక్, టీయుడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యుడు అధ్యక్షుడు శ్రీనివాస్, మధు, సీరోలు, మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, అంబటి వీరభద్రంగౌడ్, మండల ఉపాధ్యక్షుడు వేణు, ఏఎంసీ చైర్మన్ భాగ్యమ్మ పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి గురువు

మహబూబాబాద్ అర్బన్: తల్లిదండ్రుల తర్వాత అందరు పూజించే మహోన్నతమైన వ్యక్తి గురువని డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో శుక్రవారం పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంక బద్రి నారాయణ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ స్పీకర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీలు రవీందర్‌రావు, పింగిళి శ్రీపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్ చందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో నికర ఆదాయం



రైతులతో మాట్లాడుతున్న అధికారులు

బయ్యారం: ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు ప్రతి ఏడాది నికర ఆదాయం వస్తుందని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమల అధికారి జీనుగు మరియన్న అన్నారు. శుక్రవారం మండలంలోని బంజరతండా, సింగారం గ్రామాల రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటసాగు చేసిన నాలుగు సంవత్సరాల వరకు అంతరపంటగా కూరగాయలు, మిరప, పత్తి, పెసర, మినుము తదితర పంటలను సాగు చేసి అదనపు ఆదాయం సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, ఏఈఓ నాగరాజు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి చంద్రప్రకాశ్, రైతులు హట్యా, మీట్య, గోపాల్, భీముడు, రాందాస్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మహబూబాబాద్ అర్బన్: మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1975–77 బ్యాచ్ విద్యార్థులు 50 వసంతాలు పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్తి గార్డెన్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఈ సందర్భంగా చిన్ననాటి తీపి జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకట్ రెడ్డి, రంగా రెడ్డి, శ్రీనాథ్, శ్రీధర్ పాల్గొన్నారు.

చేతులు లేపితే అంతే..

- ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు

కేసముద్రం: పొరపాటున చేతులు పైకి లేపితే అంతే సంగతులు అన్నట్లుగా.. విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్న ప్రమాదకర సంఘటన మున్సిపాలిటీ పరిధి జమలాపురం సమీపంలోని పంట భూమిలో చోటుచేసుకుంది. వ్యవసాయ భూముల్లో గల విద్యుత్ స్తంభాలకు ఉన్న విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయి. పొరపాటున పశువులు వెళ్లినా తీగలు తాకే ప్రమాదం ఉంది. పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పినప్పటికీ ఏమాత్రం పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు వాపోతున్నారు.



కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

గార్ల: బంధువుల ఇంటికి వెళ్లి వస్తున్న క్రమంలో మద్యం మత్తులో కిందపడిన ఓ వ్యక్తి తలకు తీవ్ర గాయం కావడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. గార్ల మండలం అంకన్నగూడెం గ్రామానికి చెందిన ధనసరి వెంకన్న (40) ఈనెల 23న ఇల్లెందులో తన చెల్లి ఇంటికి వెళ్లి మద్యం తాగి, తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో ఇల్లెందులో కిందపడిపోయాడు. ఈఘటనలో అతని తలకు తీవ్రగాయం కావడంతో ఖమ్మంకు తరలించి చికిత్స చేయించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్‌కె రియాజ్‌పాషా వెల్లడించారు.

గడ్డి మందు తాగి యువకుడి ఆత్మహత్య

గార్ల: కేన్సర్ గడ్డగా భావించిన ఓ యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం బీఆర్‌ఎస్‌తండాలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గార్ల మండలం బీఆర్‌ఎస్‌తండాకు చెంది బి.అశోక్(22) కు మెడ వద్ద గడ్డ అయ్యింది. ఆస్పత్రులకు తిరిగి వైద్యం చేయించినా తగ్గకపోగా, తీవ్రమైన నొప్పి వస్తుంది. కేన్సర్ గడ్డగా భావించిన యువకుడు గడ్డ నొప్పిని భరించలేక ఈనెల 25 రాత్రి కలుపు మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స జరిపిస్తుండగా, తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడి తండ్రి భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్‌కె రియాజ్‌పాషా తెలిపారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

మరిపెడ రూరల్: మండలంలోని గిరిపురం చెరువు శిఖం పట్టా భూముల్లో ఓ వ్యక్తి వందలాది రేగడి మట్టి ట్రాక్కులను అక్రమంగా తరలించి ఇటుక బట్టీల వ్యాపారులకు అమ్ముకుంటున్నాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న గిరిపురం దళితులు శుక్రవారం పెద్ద సంఖ్యలో అక్కడి చేరుకుని మట్టి తరలింపును అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాధిత దళిత రైతులు మాట్లాడుతూ.. గిరిపురం గ్రామ శివారు దొంతమ్మ కంట, మోదిలకుంట చెరువుల శిఖాల్లోని సర్వే నెంబర్ 66/1, నుంచి 66/35 వరకు గల భూముల్లో దళితులకు పట్టాలు కలిగి ఉన్నాయన్నారు. ఇదే గ్రామానికి చెందిన రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా ఇట్టి భూముల్లో తవ్వకాలు జరిపి ఆంధ్ర ఇటుక బట్టీల వ్యాపారులకు అమ్ముకుంటున్నాడని వారు ఆరోపించారు. ఇరిగేషన్ అధికారుల కనుసైగల్లోనే ఈ అక్రమం రేగడి మట్టి దందా కొనసాగుతుందని వారు ఆరోపించారు. ఈ విషయాన్ని మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బాధిత రైతులు పట్ల మల్లయ్య, భాషిపంగు మైసయ్య, సురేష్, రాములు, బిక్షం, వెంకటయ్య, లచ్చయ్య పాల్గొన్నారు.

జీపీ కార్మికుల అరెస్ట్

మహబూబాబాద్ రూరల్/కొత్తగూడ: సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయ ముట్టడి చేపట్టారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు గురువారం అర్ధరాత్రి కార్మికుల ఇళ్లకు వెళ్లి పోలీసుస్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మారపు సుధాకర్, మండల అధ్యక్షుడు నలమాస వీరన్న, కార్యదర్శి చింతల అశోక్, ఇస్లావత్ కిషన్, పెద్దపులి లక్ష్మ, గిద్దల ఐలయ్య, ఎండీ చిన్న బాబా, సురుగు వెంకన్న ఉన్నారు.

కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

- మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు: కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని.. ఇదే అదనుగా తీసుకుని ప్రజల్లోకి చొచ్చుకుని పోయి స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ పిలుపు నిచ్చారు. స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో శుక్రవారం మండలస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాధ్య కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి లబ్ధిదారులకు కుచ్చు టోపీ పెడుతున్నారన్నారు. పార్టీలో అందురు కలిసిపోయి ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, లక్ష్మా రెడ్డి, వీరగాని మల్లేశం, యాకాంతం గౌడ్, వెంకన్న, ఆదిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీను, బోజ్యా నాయక్, బిక్కు నాయక్, భీముడు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ జెండా ఎగరాలి

తొర్రూరు: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని ఓడించి బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేయాలని పార్టీ మండల ఇన్‌చార్జ్ శ్రీరాం సుధీర్‌కుమార్, మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కంఠాయపాలెం, గుర్తూరు గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు రామిని శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్‌గౌడ్, హనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, మాచర్ల వెంకన్నగౌడ్, ఎన్నమనేని శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



నెల్లికుదురు: మాట్లాడుతున్న శంకర్‌నాయక్

ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

పెద్దవంగర: స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బీఆర్‌ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ రంగు కుమార్ కోరారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అవుతాపురం, గంట్లకుంట, కాన్వాయిగూడెం గ్రామాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నాయకులు పాలకుర్తి యాదగిరిరావు, శ్రీరాం సంజయ్, కనుకుంట్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిస కావొద్దు



విద్యార్థులతో కలిసి మొక్క నాటుతున్న సీఐ సర్వయ్య

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారవద్దని రూరల్ సీఐ సర్వయ్య అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మ గూడెం విద్యా భారతి పాఠశాలలో రూరల్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో యువతకు, విద్యార్థులకు మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి సీఐ మొక్కలు నాటారు. గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఎస్సై దీపికా రెడ్డి మహిళల భద్రత, సైబర్ క్రైంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సై జాకీర్, హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్ రెడ్డి, కానిస్టేబుల్స్ రాందాసు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయ కేంద్రాలపై దాడులు

కేసముద్రం: మండలంలోని పెనుగొండ గ్రామంలో నాటుసారా అమ్మకం కేంద్రాలపై వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, మహబూబాబాద్ టాస్క్‌ఫోర్స్, గూడూరు ఎక్సైజ్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ సీఐ భిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం.. 40 లీటర్ల నాటు సారా, 5 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని, 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిపై నాలుగు కేసులను నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అనంతరం అదుపులోకి తీసుకున్న సక్కుబాయి, జి.లక్ష్మీ, వీరయ్య, ఎస్.లక్ష్మీ, కౌసల్య, జి.లక్ష్మీ, ఖాజాబీ, విజయ, వీరస్వామి, రామనర్సమ్మలను తహసీల్దార్ వివేక్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ నాగయ్య, ఎస్సై రజిత, టాస్క్‌ఫోర్స్ సీఐ నీరజ, టాస్క్‌ఫోర్స్ ఎస్సై కిరీటి, ఎక్సైజ్ శాఖ ఎస్సై రాజేశ్వరి పాల్గొన్నారు.



అరెస్ట్‌ను చూపుతున్న పోలీసులు

సంక్షిప్త సమాచారం

వైద్య పరీక్షలు

నర్సింహులపేట: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం పీహెచ్‌సీ వైద్యాధికారి కవిత వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సుజాత, ప్రిన్సిపాల్ స్వప్న, ఏఎన్‌ఎంలు ప్రసన్నకుమారి, సునీత, అన్వేష్, సరస్వతి పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

నెల్లికుదురు: మండలంలోని మునిగలవీడు గ్రామంలో ఓ బజారులో నిల్వ ఉంటున్న మురుగు నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ ఉగ్గ దేవేందర్ ఎంపీడీఓ బాలరాజుకు శుక్రవారం వినతి పత్రం అందించాడు.

కాల్వ ఆక్రమణ

డోర్నకల్: వెంచర్ నిర్మాణం కోసం కాల్వను ఆక్రమించారని డోర్నకల్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ తెలిపారు. స్థానిక పంపుబావితండా సమీపంలో ఏర్పాటైన వెంచర్‌ను శుక్రవారం పరిశీలించిన టీపీఓ వెంచర్ నిర్మాణం కోసం కొర్ల కుంట కాల్వను ఆక్రమించారని, దీనిపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా శంకర్

డోర్నకల్: మాలమహానాడు మండల ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా గొల్లచర్లకు చెందిన దార్ల శంకర్ నియమిస్తున్నట్లు వైస్ ప్రెసిడెంట్ పగిడిపల్లి వీరాజు ప్రకటించాడు.

గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి

మరిపెడ రూరల్: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో అంతర్గత అభివృద్ధి పనులు చేపట్టాలని ఎంపీఓ సోమ్లానాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పూసలతండా వద్ద రోడ్డు పై ప్రవహిస్తున్న మురుగు నీరును తొలగించే పనులు చేపట్టారు.

వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

కురవి: ఈనెల 29న నెల్లికుదురు మండల కేంద్రంలో తెలంగాణ మాల జర్నలిస్టుల అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్ శుక్రవారం పిలుపునిచ్చారు.

రాజీనామా

నర్సింహులపేట: కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్‌కుమార్ యాదవ్ తన పదవీకి, పార్టీకి రాజీనామా చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. పార్టీ కోసం పనిచేసే వ్యక్తికి గుర్తింపు లేకపోవడం, మండలంలో కాంగ్రెస్ నాయకుల సమన్వయ లోపించడంతో విరక్తి చెంది రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డు సుందరయ్య నగర్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం శంకుస్థాపన పూజలు చేశారు. కార్యక్రమంలో సంపంగి రామచంద్రు, గుగులోత్ వెంకట్, ముంజాల రాజేందర్, చెన్నూరి విజయ లక్ష్మి, బోడ రాము పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

కురవి: జూలై 5, 6వ తేదీల్లో మండల కేంద్రంలో నిర్వహించే సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో సభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్, నెల్లూరు నాగేశ్వర్‌రావు, బుర్ర సమ్మయ్య, దొంతు రామ్మూర్తి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

కేసముద్రం: మండలంలోని మర్రితండాకు చెందిన భుక్య లక్ష్మణ్ అనే రైతు ఎప్పటిలాగే శుక్రవారం ఎడ్లను మేతకు తొలుకెళ్లాడు. అప్పటికే పంటభూమిలో విద్యుత్ స్తంభానికి ఉన్న ఎర్త్‌వైర్‌కు విద్యుత్ సరఫరా అవుతుండగా, అటుగా వెళ్లిన ఎద్దు ఎర్త్‌వైర్‌ను తాకడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు మృతితో సుమారు రూ.65వేలను నష్టపోయానని బాధిత రైతు తెలిపాడు.

రోడ్డు వెడల్పును తగ్గించాలి

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులు 100 ఫీట్లు కాకుండా, 60 ఫీట్లకు తగ్గించాలంటూ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్‌తోపాటు, పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం జ్యోతిరావు పూలే విగ్రహనికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈనెల 28న స్థానిక నాయకులకు మెమోరాండం అందజేత, 29న భారీ ర్యాలీ, 30న స్వచ్ఛందంగా బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. కార్యక్రమంలో వోలం శ్రీనివాస్, శ్రీపాల్‌రెడ్డి, బోగోజు నాగేశ్వరాచారి, వేణుగోపాలాచారి, యాదగిరి పాల్గొన్నారు.

నారుమడుల పరిశీలన



దంతాలపల్లి: రైతులు తమ పంట పొలాల్లోని నారుమడుల్లో నాణ్యమైన పద్ధతులు పాటించినప్పుడే వరినారు ఆరోగ్యంగా పెరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారి వాహిని అన్నారు. శుక్రవారం మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ఆమె క్షేత్రస్థాయిలో నారుమడులను పరిశీలించారు.

ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

గార్ల: మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గంగావత్ రాంసింగ్, రూపాబాయి, ఎస్సీ సుందర్ పాల్గొన్నారు.

అక్షరాభ్యాసం

చిన్నగూడూరు: మండలంలోని చిన్నగూడూరు సెక్టార్ పరిధిలో ఉగ్గంపల్లి కూతల తండా అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

జాతీయ రహదారిపై మరమ్మతులు షురూ..

కురవి: మండల కేంద్రం శివారు లింగ్యా తండా పరిధిలోని 365 జాతీయ రహదారిపై ఇటీవల తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు మరణిస్తుండడంతో పోలీసుల సూచనలు, ఎస్‌ఎఫ్‌ఐ ఆందోళన నేపథ్యంలో శుక్రవారం నేషనల్ హైవే అధికారులు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. కురవి ఎస్సై గండ్రాతి సతీష్ దగ్గరుండి పనులు చేయిస్తున్నారు.

ఎన్‌ఆర్‌ఈజీఎస్‌పై సోషల్ ఆడిట్

బయ్యారం: మండలంలో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద చేపట్టిన రూ.6.40కోట్ల పనులకు సంబంధించి శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. పనుల్లో 1.55లక్షల మేర నిబంధనలకు విరుద్ధంగా వినియోగం చేశారని, వాటిని రికవరీ చేయాలని డీఆర్‌డీఓ మధుసూదనరాజు ఆదేశించారు. ఇదేవిధంగా కూలీలకు ఈకేవైసీ చేయించకపోవటం ద్వారా సకాలంలో వేతనాలు అందడం లేదని సోషల్ ఆడిట్ బృందం తెలపడంతో డీఆర్‌డీఓ ఆగ్రహం వ్యక్తం చేసి ఈకేవైసీ చేయించాలన్నారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ ఆధాం, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ మన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏపీఓ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



సోషల్ ఆడిట్‌లో పాల్గొన్న డీఆర్‌డీఓ

గంజాయి తరలిస్తున్న ముఠా అరెస్ట్

దంతాలపల్లి: మండల కేంద్రంలోని దంతాలపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో గంజాయి ముఠాను అరెస్ట్ చేసినట్లు తొర్రూరు సీఐ గణేష్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని పెద్దముప్పారం క్రాస్ రోడ్డు శివారులో ద్విచక్రవాహనాలపై అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను ఆపి తనిఖీలు నిర్వహించగా వారి వద్ద 1.2కేజీల గంజాయి లభ్యమయినట్లు తెలిపారు. దీంతో గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనపర్చుకుని విచారణ జరపగా వీరు జిల్లాలోని తొర్రూరు మండలం వెలికట్టె గ్రామానికి చెందిన షేక్ ఫరాక్, వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన తాటికాయల సాయికుమార్, కుక్కల సాయికుమార్, సూర్యాపేట జిల్లా అంబేడ్కర్‌నగర్‌కు చెందిన షేక్ నజీర్‌ను అదుపులోకి తీసుకుని నలుగురిని రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. ఎస్సై పిల్లల రాజు సిబ్బంది పాల్గొన్నారు.